

ఎయిడ్స్ పై అవగాహన

హన్వాడ : మండల పరిధిలోని మునిమోక్షం గ్రామంలో చైల్డ్ పండు ఇండియా మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ పై సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ ఫండ్ ఇండియా మహబూబ్‌నగర్ డీఆర్పి శ్రీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ టీబీ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 ఏండ్ల నుంచి 60 ఏండ్ల కలిగిన ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 65 మందికి పైగా యువకులు మహిళలు వచ్చి స్వచ్ఛందంగా పాల్గొని రక్త పరీక్షలు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా జోనల్ సూపర్వైజర్ కృష్ణ, ఎస్ ఎం మంజుల,గ్రామ సర్పంచ్ రాములమ్మ, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, స్వాతి, ఆశ వర్కర్స్ షాహిని మంగమ్మ అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం ఎదుట వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో త్వరలో పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ని మరింతగా బలోపేతం చేస్తామని తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

తరుగు పేరుతో దోపిడీ

- అకాల వర్షాలు , తెగుళ్లకు రైతులు పంటలు నష్టం
- కోతల పేరుతో మిల్లర్లంతా ఏటా కోట్లలో దందా ?
- గతం కంటే ఈసారి దిగుబడి తగ్గింది: రైతులు
- పట్టించుకొని పాలకులు

అకాల వర్షానికి, తెగుళ్లకు సోకి మిగిలిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన రైతులు రకరకాలుగా దోపిడీకి గురవుతున్నారు కోతల పేరుతో మిల్లర్లంతా ఏటా కోట్లలో దందా చేయడం జరుగుతున్న విషయం తెలిసిందే. అయిన అధికారులు మాత్రం పట్టించు కొవడం లేదని రైతు సంఘాల నాయకులు తెలిపారు.



నవతెలంగాణ- వీపనగండ్ల

విపనగండ్ల మండలంలో 12 గ్రామపంచాయతీలో ఐకెపి, సింగిల్ విండో సొసైటీలో కొనుగోలు కేంద్రాలు, గోవర్ధనగిరి, కొర్లకుంట గ్రామాలలో ఐకెపి కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో సుమారు 600 రైతులు గాను లక్ష బ్యాగులు, కొనుగోలు చేసి 40 వేల క్వింటాలు ధాన్యం సేకరించినట్లు అధికారులు చెప్తున్నారు. మొన్నటి వరకు అకాల వర్షాలు , తెగుళ్లకు రైతులు పంటలు నష్టపోవడం జరిగింది చివరికి మిగిలిన పంటను కొనుగోలు కేంద్రాలకు వస్తే తీసుకొస్తే తేమ, గడ్డి, తాలు, కాంట్రా తరుగు, ఉందంటూ రకరకాల కారణాలు చెప్పి సుమారు బ్యాగుకు రెండు నుంచి మూడు కిలో లా వరకు తరుగు తీస్తున్నారు. వాస్తవానికి 40 కిలోల బస్తా కోసం 650 గ్రాములు సంచి బరువు కు మించి తరుగు తీయవొద్దన్న నిబంధనల కు మండలంలో ఎవరు పెద్దగా పట్టించుకోవడం లేదు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కలిసి ఈ దందా చేస్తున్నారని గ్రామాల రైతులు ఆరోపించారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో తేమ సాకుతో చాలామంది మిల్లర్లు కొర్రీలు పెడు తున్నారు అకాల వర్షాలు కారణంగా చాలా చోట్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసిన విషయం తెలిసిందే గతంలో ఎప్పుడు లేని విధంగా వర్షాలు కురవడం జరిగింది అని రైతులు పేర్కొంటున్నారు గతం కంటే ఈసారి దిగుబడి తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు క్షేత్రస్థాయిలో తేమ, మట్టి పేల్లలు, తాలు, తోపాటు కాంటా తరుగు ఉందని చెబుతూ 40 కీ కిలో లా బ్యాగుకు కిలో 600 గ్రాముల రెండు కిలోల వరకు అదనంగా తూకం చేయడం జరుగుతుందని రైతులు రైతులు తెలిపారు. మిల్లుకు వెళ్లిన ధాన్యం తూకం ఎంటర్ చేసే సమయంలో తక్కువగా ఉన్నాయని లారీకి ఏడు నుంచి ఎనిమిది క్వింటాళ్ల ధాన్యం కోత పెట్టడం జరుగుతుందని ఐకెపి అధికారులు పేర్కొం టున్నారు. శ్రీరంగాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ ట్రేడర్స్ రైస్ మిల్ నాగవరంలో అలా జీన్స్, పెబ్బేర్ లోని సాయి గోపాల్, షేర్ పల్లి సప్తగిరి మిల్లులలో భారీగా తరుగు పేరుతో దోపిడీ చేశారని ఆరోపించారు. ఒక్కొక్క మిల్లులో రెండు నుంచి ఏడు క్వింటాళ్ల వరకు తరుగు తీయడం జరుగుతుంది. అదేవిధంగా గోవర్ధనగిరి లో ఉమామహేశ్వరి, చిన్నంబాయి లోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లులలో రెండు క్వింటాళ్ తరుగు తీస్తున్నారని రైతులు నిర్వాహకులు ఆరోపిస్తున్నారు.గోవర్ధనగిరి గ్రామానికి వ ఈర్ల, ఈశ్వరయ్య రైతు చెందిన ధాన్యం శ్రీరంగాపూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ మిల్లర్ యజమాన్యం 5 క్వింటాల్ తరుగు తీస్తే లారీ అన్లోడ్ చేయడం జరిగిందని రైతు పేర్కొన్నాడు తొమ్మిది రోజుల నుంచి అప్రోచ్ ఇవ్వలేదు నిర్వాహ కులు పేర్కొం టున్నారు అదేవిధంగా గోపాలదిన్నె గ్రామానికి చెందిన పిచ్చి కుంట్ల ,బాలయ్య రైతుకు కూడా ధాన్యం తాలు ఉందని నెపంతో శ్రీ లక్ష్మీ నరసింహ శ్రీరంగాపూర్ రైస్ మిల్ వారు రైతు కోత పెట్టడం జరిగింది ఈ రైస్ మిల్ లో ఉన్న ఏ బ్రిడ్జి కాంట తక్కువ చూపుతోందని కల్వరాల్లో ఉన్న ఏ బ్రిడ్జి కాంటా తూకం చేయించుకొని వెళ్లి మళ్లీ శ్రీరంగాపూర్ లో తూకం చేయడగా శ్రీరంగాపూర్ లో 7 క్వింటాళ్ల ధాన్యం తక్కువగా చూపడం జరిగిందని ఐకెపి అధికారులు పేర్కొనడం జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ కొన్ని రైస్ మిల్లులో ఏ బ్రిడ్జి కాంటాలు కూడా వ్యత్యాసాలు ఉండడం రైతులను మోసం చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు రైస్ మిల్ లో పర్యవేక్షణ చేసి కాంటాలను సరిచేసి కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లులో తరుగుదోపిడిని అరికట్టాలని మండల లోని ఆయా గ్రామాల రైతులు కొరారు.



కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసిన కాంటలో వ్యత్యాసం



శ్రీలక్ష్మి నరసింహ రైస్ మిల్ శ్రీరంగాపూర్‌లో ఏ బ్రిడ్జి కాంటలో వ్యత్యాసం చూపుతుంది. కల్వారాలలో లారీని ఏ బ్రిడ్జి కాంటా వేసి శ్రీరంగాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ రైస్ మిల్లు ఏ బ్రిడ్జి కాంట వేయగా ఏడు కింటాలు వ్యత్యాసం చూపుతోందని పేర్కొన్నారు ఇలా వ్యత్యాసం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అధికారులు పర్యవేక్షణ చేయాలి

శాంతమ్మ, మండల సమైక్య అధ్యక్షురాలు

మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కలిసి రైతులను మోసం చేస్తున్నారు.



ఐకెపి, సింగిల్ విండో కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కొనుగోలు సందర్భంలో తాలు, తేమ , గడ్డి మట్టి, శాతంతో రైతుల నుంచి క్వింటాలుకు మూడు నాలుగు కిలాలు తరువు తీయడం రైతులను మోసడం చేయడం జరుగుతుందని అన్నారు జిల్లా అధికారులు పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయి.

ఎండి మహబూబ్ పాషా, రైతు సంఘం మండల కార్యదర్శి

5 క్వింటాళ్ల ధాన్యం తరుగు తీశారు



శ్రీరంగాపూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ రైస్ మిల్ నిర్వాహకులు తరుగు పేరుతో ఐదు క్వింటాళ్ల ధాన్యం కోత పెట్టడం జరిగింది.180 సంచులు తీసుకేళ్లాం. ఈ సంవత్సరం దిగుబడి తగ్గిందని దీనికి తోడు అకాల వర్షంతో నష్టపోయాం.

ఈర్ల ఈశ్వరయ్య, గోవర్ధనగిరి.

పని హక్కులను కాలరాయడం తగదు

- ఉపాధి హమి చట్టాన్ని ఎత్తివేత కుట్రను అపకపోతే బీజేపీని గద్దె దించుతాం
- కలెక్టరేట్ ముందు ఉపాధి హామీ పరిరక్షణ కమిటీ నాయకుల ధర్నా

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పని హక్కులను కాలరాయడం తగదని,బడ్జెట్‌లో కొత విధించడం దుర్మార్గమని ఉపాధి హామీ పరిరక్షణ కమిటీ నాయకులు అన్నారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రాధన కార్యదర్శి కడియాల మోహన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేందంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రాధన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ పని హక్కులను కాలరాయడం తగదని,బడ్జెట్‌లో కొత విధించడం దుర్మార్గమన్నారు.ఉపాధి హమి చట్ట పరిరక్షణ కు ఐక్య ఉద్యమం చెపట్టాలని పిలుపునిచ్చారు. గత ఎనిమిది ఏండ్లుగా కేంద్ర బడ్జెట్ లో నిధులను తగ్గిస్తు పథకాన్ని నీరుగారిస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా 20 కొట్ల మంది దళితులు,18 కోట్ల మంది గిరిజనులు ఉపాధి హామీ పనివల్ల ఆత్మ గౌరవంతో బతకడాన్ని బిజెపి జీర్ణించుకొవడం లేదన్నారు.పనిదినాలను తగ్గిస్తుందన్నారు. కూలీలు చేసిన పనికి వారం రోజులలో చెల్లించాల్సిన వెతనాలు ఆరు నెలలైన వెతనాలు చెల్లించకుండ శ్రమ దొపిడికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.కేరళలోని వామపక్ష ప్రభుత్వ మాదిరి పట్టణ పేదలకు ఉపాధి పనులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం జరుగుతున్న దశల వారి ఆందోళనా, పోరాటాలలో కూలీలు, ప్రజాసంఘాలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం తెలంగాణ వ్యవసాయా వృత్తి దారుల యునియన్ రాష్ట్ర కార్యదర్శి డి వెంకటయ్య ,డిబియాస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. రాష్ట్రంలో 57.17 లక్షల జాబ్ కార్డులలో కోటి 20 లక్షల మంది పైగా తమ పేర్లను నమోదు చేసుకోని ఉన్నారని గుర్తుచేశారు. కానీ ఇందులో 36.73 లక్షల జాబ్ కార్డులలోని 65 లక్షల మంది కూలీలకు మాత్రమే పని కల్పించినట్లు చెప్పారని గత సంవత్సర ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయన్నారు. జాబ్ కార్డులలో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని చట్టంలో ఉన్న డైరెక్షన్‌ను అమలు చేయాలంటే కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ 2.64 లక్షల కోట్లు కేటాయించాలని ప్రజాసంఘాలు, మేధావులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఎస్ రాష్ట్ర అధికారాప్రతినిధి జంబూలయ్య ప్రజాసంఘాల నాయకులు జగన్ వెంకటేశ్వరమ్మ, ఎం రవి, నాగన్న,వెంకటమ్మ సాయిలు, కాదర్, జయరాములు, స్వాతి, తిరుమలేష్ రామచంద్రమ్మ యాదమ్మ ,మహిళకూలీలు తదితరులు పాల్గొన్నారు.

నాడు కరెంటు వస్తే వార్త.. నేడు కరెంటు పోతే వార్త

- తెలంగాణ వచ్చాకే నిరంతర వెలుగులు
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- జడ్చర్ల

తెలంగాణ ఏర్పడక ముందు కరెంటు వస్తే దినపత్రికల్లో వార్త వచ్చేదని, తెలంగాణ వచ్చాక ప్రస్తుతం కరెంటు పోతే వార్త అవుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్ విజయోత్సవాల పేరిట జడ్చర్ల చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో కరెంటు సరిగ్గా లేక వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు చేతి వృత్తులతో పాటు అనేక రంగాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో నిరంతరంగా 24 గంటల విద్యుత్ అందుతుందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతుండడంతో రైతులకు కరెంటు తిప్పలు తప్పాయన్నారు. ఎండాకాలం వచ్చిందంటే ఉక్కపోతతో సామాన్య ప్రజలు అల్లాడిపోయిన రోజులను గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ విజన్, దూరదృష్టి వల్ల నేడు విద్యుత్ సమస్య లేకుండా చేశారన్నారు. దేశంలోనే రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందు విద్యుత్ విజయోత్సవం సందర్భంగా విద్యుత్ పొదుపు వాడుక గురించి ఉద్యోగులతో కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలో ని చేగుంట గ్రామం అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని ఎంపీడీవోను జిల్లా అదనపు కలెక్టర్ మానుచౌదరి ఆదివారం ఆదేశించడంతో దింతో సోమవారం ఎంపీడీవో కరుణశ్రీ తమ సిబ్బందితో కలిసి మొక్కలను తెప్పించి నాటారు. జిల్లా అదనపు కలెక్టర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. నేడు మంగళవారం ప్రభుత్వ జిల్లా కార్యాలయాల ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ భూత్పూర్, నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిలో వస్తున్నందున జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిపై ఉన్న గ్రామాలకు సంబంధించిన అవెన్యూ ప్లాంటేషన్ ను సీఎం పరిశీలించే అవకాశం ఉందన్నారు. జిల్లా, మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట జిల్లా మండల అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

తెలంగాణ విజయాలకు గుర్తుగా 22 రోజుల పండుగ

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పండుగ అంటే ఒకటి లేదా రెండు రోజులపాటు జరుపుకుంటామని కానీ తెలంగాణ విజయాలకు గుర్తుగా దశాబ్ది ఉత్సవాల 22 రోజుల పాటు గొప్పగా పండుగను చేసుకుంటున్నామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శిల్పారామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. అనంతరం అక్కడ హాజరైన రైతులు విద్యుత్ సిబ్బందిని ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు... దేశంలో రైతులకు నిరంతరం నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంలో మన విద్యుత్ ఉద్యోగులు ఎంతో కష్టపడి కరెంటు కష్టాలను తీర్చారని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో మనిషి ఎత్తులో ఉన్న కరెంటు వైర్లు తగిలి ఎందరో రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ రికార్డింగ్స్ తర్వాత కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతోపాటు ట్రాన్స్ఫార్మర్లు, నూతన విద్యుత్ లైన్లు వేయడం వల్ల విద్యుత్ ప్రమాదాలను అరికట్టే అవకాశం లభించిందని, లో వోల్టేజీ సమస్య తీయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే విద్యుత్తు రంగంలో మనం విజయం సాధించామని... విద్యుత్ విజయానికి గుర్తుగా ఆ శాఖ ఉద్యోగులకు మిగతా శాఖలతో పోలిస్తే అత్యధిక వేతనాలను అందిస్తున్నామని అన్నారు. ఒక ఐఏఎస్ అధికారి కంటే సీనియర్ లైన్ మెన్ కు అధిక వేతనం వస్తుందని తెలిపారు. విధి నిర్వహణలో చక్కని ప్రతిభ కనబరిచిన పలువురు విద్యుత్ ఉద్యోగులను మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రవి నాయక్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, ఎస్ ఈ రామ్మూర్తి, 1104 విద్యుత్ యూనియన్ కార్యదర్శి సాయిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, ఏఈ షకీల్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని నాన్ చేరువు తండా గ్రామ పంచాయతీ లోని నర్సింగ్ తాండకి చెందిన జాటావత్ రాజు(28) ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపిన వెంటనే వారి మృతికి ప్రగాడ సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సాయంగా 5000/- రూపాయలు ఆర్థిక సహయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోరి రవినాయక్, ఉపసర్పంచ్ మహేందర్ నాయక్, గణేష్, జాతవత్ శంకర్, రాజు, పాండు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కాలనీల్లో నెలకొన్న ప్రతి చిన్న సమస్య పరిష్కారమవ్వాలి : మంత్రి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో నెలకొన్న ప్రతి చిన్న సమస్యను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పరిష్కరిస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ కాలనీ, సగర కాలనీ, రామకృష్ణ కాలనీ, వాసవీ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలలో వార్డు పర్యటన చేపట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి స్వాగతం పలికారు. పోచమ్మ కాలనీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం వార్డు ప్రతినిధుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కాలనీ సంక్షేమ సంఘాలు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను ఘనంగా సత్కరించాయి. పర్యావరణ దినో త్సవం సందర్భంగా మంత్రి మొక్క నాటారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతోపాటు సీసీ రోడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు రూపొందించి త్వరి తగతిన పనులను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. మిగిలిపోయిన రోడ్లన్నింటినీ నిర్మించి కాలనీలన్నింటికీ డ్రయినేజీ వ్యవస్థను రూపొంది ంచాలన్నారు. పాలకొండ పెద్ద చెరువు ఆక్రమణకు గురి కాకుండా ఎఫ్ టి ఎల్ హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేస్తున్నాడని స్థానికులు ఫిర్యాదు చేయగా వెంటనే నోటీసులు పంపించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూడాలని, దోమలు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని డ్రయినేజ్‌పై కల్వర్టు నిర్మించి స్థానికుల రాకపోకలకు అవకాశం కల్పించాలన్నారు. హౌసింగ్ బోర్డ్ సొసైటీ కాలనీని ఏమాత్రం అభివృద్ధి చేయకుండా తమకు అప్పగించిందని అన్నీ తామే అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు గజం రూ.2 వేల విలువ ఉన్న స్థలం విలువ నేడు కనీసం రూ.20 వేలకు పైగా ఉందని తెలిపారు. మంత్రి వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, కౌన్సిలర్ కోరమోని వనజ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

- ముగిసిన వేసవి కరాటే క్యాంప్
- బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు


నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆర్కే స్పోర్ట్స్ కరాటే మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ కే.రవి కుమార్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్లో నిర్వహించిన వేసవి కరాటే శిక్షణ క్యాంప్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శాంత పాల్గొని విద్యార్థులకు బెల్ట్ ,సర్టిఫికెట్స్ లు అందజేసి విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభా చాటి పతకాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ప్రతినిత్యం కరాటే చేయడం వల్ల శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.అమ్మాయిలకు ఆత్మరక్షణకు కరాటే నేర్పించడానికి ప్రోత్సహిస్తున్న తల్లి దండ్రులను అభినందించారు. మాస్టర్ కే. రవి కుమార్ మాట్లాడుతూ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో లక్ష్మీ పద్మప్రియ, షోయబ్, భువన్, బ్లాక్ బెల్ట్ సాధించగా.నవ్య ,అగస్త్యసాయి ,శివప్రసాద్ బ్రౌన్ బెల్ట్ లు, శ్రీవత్స, శృతన్, సుహాన్ ఆదికేశవరెడ్డి గ్రీన్ బెల్ట్ , హర్షవర్ధన్, హర్షిణీ పర్పుల్ బెల్ట్, కే జయంత్, లికిత, శ్రీ హర్ష, హారిక, అభ్యాస తిలక్ ఎల్లో బెల్ట్ లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ ఇన్స్ట్రక్టర్‌లు నిఖిల్, రోహిత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశాం

- రైతులను, పోలీసులను మోసం చేసి దినోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజలకు మాట ఇస్తే మడమతిప్పని పార్టీ కాంగ్రెస్ అని ఇప్పటివరకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జియంఆర్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాలు గడవకముందే దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం అవివేకమన్నారు, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ చేసిన మోసం, దగాను ప్రజలు మర్చిపోలేదన్నారు, బిఆర్ఎస్ దశాబ్ది ఉత్సవాల పేరిట చేస్తున్న ఉత్సవాలలో ప్రజలెవరు పాల్గొనకపోవడంతో బలవంతంగా ప్రజలను తరలించి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు, బిఆర్ఎస్ చేసింది చెప్పుకునేందుకు జిల్లా మంత్రులు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్లు ఇవ్వరు, రైతుబంధు ఎత్తివేస్తారు, ఉచిత కరెంటు ఉండదంటూ మొన్న స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు, రైతులకు ఉచిత విద్యుత్, గతంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనత, పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి అర్హులైన అందరికీ పెన్షన్లు ఇచ్చినా ఘనత కాంగ్రెస్దేనన్నారు, గతంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ సర్పంచ్ తీర్మానంతో వారం రోజుల్లో పెన్షన్ వచ్చేదన్నారు, కానీ నేడు బిఆర్ఎస్ పాలనలో రెండేళ్లు గడుస్తున్న వితంతువులకు పింఛన్లు ఇవ్వడం లేదని, కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం లేదని బిఆర్ఎస్ పాలనను తూర్పురాబట్టారు, కనీసం పెన్షన్లు రేషన్ కార్డులు కూడా ఇప్పించుకునే స్థితిలో లేని మంత్రులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. హామీ ఇస్తే తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్దేనన్నారు, గతంలో ప్రజలకు హామీలన్నీ నెరవేర్చాం, రేపు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని జిఎంఆర్ తెలిపారు అదేవిధంగా ఇంట్లో అర్హులైన ఇద్దరికీ కనీస పెన్షన్ 5000 రూపాయలు ఇస్తామన్నారు, రైతు బంధు సహాయం రైతులకు మరియు కౌలు రైతులకు ఇరువురికి సంవత్సరానికి 15వేల సాయం అందిస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్ లో తెలియజేశామని, డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని తెలిపారు, ఇటీవల కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చిన సంగతి టీఆర్ఎస్ నాయకులు గుర్తెరగాలని మంత్రులకు హితవుపలికారు. కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీని తేలికగా తీసివేసిన బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో కాంగ్రెస్ కు పెరుగుతున్న మద్దతు చూసి మతిభ్రమించి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు, కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ మంత్రుల, ఎమ్మెల్యేల అక్రమాలపై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. వసంత రాఘవేందర్ రాజు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జహీర్ అక్తర్ , జిల్లా ఎస్సీ అధ్యక్షులు సాయిబాబా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె. చంద్రశేఖర్ ,జిల్లా అధ్యక్షులు ఆవేజ్ , రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్ , టౌన్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అజ్మత్ , నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జీ నిర్మాణ పనుల పరిశీలన



ఆత్మకూరు : ఆత్మకూరు – వనపర్తి మధ్యలో గల నెలవిడి గ్రామ సమీపంలో మదనపురం మధ్య గల ఊక చెట్టు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జీ నిర్మాణ పనులను సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెండర్ నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఐ టి పనులు రూ.9.25 కోట్లతో నిర్మితమవుతున్నట్లు , బ్రిడ్జీ నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యవంతంగా నిర్మించాలని సూచించారు. పనులు వేగవంతంగా చేసి జూలై చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మధునాపురం ,కొత్తకోట టీఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



ఆత్మకూరు : పట్టణంలోని కొత్తకోట రోడ్డులో ఉన్న పాత ముస్లింల కబ్రస్తాన్‌లో నిలిచిన మురుగు, డ్రైనేజీలు, పరిసరాలను శుభ్రపరచడం, కబ్జాలను నియంత్రించాలని కోరుతూ ఆత్మకూరు కబ్రస్తాన్ కమిటీ, ముస్లిం ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పాత ముస్లిం స్మశాన వాటిక సర్వే నంబరు 1/1 లోనీ ఆనుకుని ఉన్న బాలాజీ కాంప్లెక్స్ లోని అద్దె భవనాల నుంచి మురుగు పైపులు లీకై పక్కనే ఉన్న స్మశాన వాటికలో మురుగు చేరి కుంటగా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై గతంలో కమిషనర్, చైర్మన్‌లకు విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా స్మశాన వాటికస్థలంలో కబ్జాలు గతంలో జరిగాయని, ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. కబ్రస్తాన్‌కు చెందిన స్థలంను సర్వే చేయాలని, ఆ ప్రదేశాన్ని శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ వహీద్, షేక్ మోషీన్, వశీం, ఫిరోజ్, ఉస్మాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని ఎత్తివేసే కుట్రను విరమించుకోవాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు



వనపర్తిరూరల్ / ఆత్మకూర్ : ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రను కేంద్రం విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ , కొత్త గ్రామ పంచాయతీల సీనియర్ మెట్ల యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను ఎత్తివేసే ందుకు కుట్రను కేంద్రం విరమించుకోవాలని ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొత్త గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలని ధర్నా చేయడం జరిగిందని ,అలాగే కేంద్రంలో రెండోసారి ఎన్డీఏ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టం కింద జరుగుతున్న పనులకు నిధులను 21.6శాతం తగ్గించిందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా జాబ్ కార్డులు కలిగిన వారిలో 55శాతం కూలీల కంటే తక్కువ మందికే పనులు కల్పిస్తుందన్నారు. ఇదే పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల జాబ్ కార్డులు, ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్ ,ఫోన్ నెంబర్లు ఆన్లైన్లో లింక్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం ,పని ప్రదేశాల్లో ఉదయం ఏడు గంటలకు సాయంత్రం ఐదు గంటలకు రెండుసార్లు ఫొటో దిగి ఆన్లైన్లో ఫొటోలు అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని చెప్పడం చూస్తుంటే ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నట్లు తెలుస్తోం దన్నారు. చట్ట ప్రకారం బ్లూ ఫామ్, పే స్లిప్పులు ,నీడనిచ్చే టెంట్లు, తాగ డానికి మంచినీళ్లు, మెడికల్ కిట్లు, రవాణా లోకల్ ఆటో చా ర్జీలు, కూలీలకు ఇచ్చే తట్టా ,పారా , గొడ్డలి ,వంటి వాటిని ఇవ్వకుండా నిలిపివేసినట్లు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం పని చూపని దగ్గర జాబ్ కార్డుదారులకు చట్ట ప్రకారంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలన్న నిబంధనకు తూట్లు పొడు స్తుందన్నారు. పనిప్రదేశాల్లో చంటి పిల్లలను చూడడం కోసం ఒక ఆయాను నియమించాలని ఉన్న అమ లు చేయ డం లేదని అన్నారు. ఈ రకంగా ఎన్ఆర్ఈజీఏస్ ఎత్తివేసే కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. జాతీయ ఉపా ధి హామీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే కుట్రగా జరిగితే దేశం లోని వ్యవసాయ కూలీల బతుకులు భారంగా మారు తాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఎన్డీఏ ప్రభుత్వం తమ భూస్వా మ్యం పెట్టుబడిదారీ పద్ధతులను విరమి ంచు కొని పేదలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు .తెలంగాణ రాష్ట్రంలో కొత్త గ్రామపంచాయతీలను ఏర్పరిచి నాలుగు న్నరా సంవత్సరాలు అవుతున్న ఆ గ్రామా లకు ఫీల్డ్ అసిస్టెంట్ల నియమించడం లేదని ,ప్రస్తుతం ఆయా గ్రామాల్లో సీనియర్ మెట్లుగా ఉన్నటువంటి వారు కొనసాగుతున్న వారిచేతనే ఎట్టిపని చేస్తున్నారన్నారు. కొత్త గ్రామపంచాయతీలలో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కొలతలతో సంబంధం లేకుండా చట్టప్రకారంగా రూ.272 రూపాయలు చెల్లించాలి, అదేవిధంగా రోజు కూలి రూ.600లు చెల్లించాలని, రెండుసార్లు ఫొటో అప్లోడ్ చేసేవిధానాన్ని రద్దు చేయాలి, వారం వారం వేతనాలు ఇవ్వాలి, పని చూపని జాబు కార్డుదారులకు చట్ట ప్రకారంగా నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. పట్టణ పేదలకు కూడా ఉపాధి పనులు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చి ఏడాదికి 200 రోజుల పని దినాలు కూడా కల్పించాలన్నారు. ప్రమాద బీమా కింద కూలీలకు ఐదు లక్షలు చెల్లించాలని, ప్రమాదంలో కూలీలు చనిపోతే రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఏవోకి అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, చిరంజీవి ,మాసన్న, వనజ, లక్ష్మి ,మరియు కొత్త గ్రామ పంచాయతీల సీనియర్ మెట్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ అందజేత



ఆత్మకూరు : అమరచింత మండలంలోని చంద్రనాయక్ తండా గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ నిధుల నుంచి మంజూరైన రెండు లక్షల ప్రొసీడింగ్ కాపీని చంద్రనాయక్ తండావారికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీటీసీ సరోజ వెంకటయ్యలకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిల్ప శంకర్‌నాయక్ , ఉపసర్పంచ్ సీతమ్మ , కృష్ణ నాయక్ , మంజునాయక్, స్వామినాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులకు .. దరఖాస్తు చేసుకోండి

కొత్తకోట : వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలోగల అమడబాకుల ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి తెలిపారు. ఆదర్శ పాఠశాల లోని 6 7 8 తరగతులకు తెలుగు .హిందీ. సైన్స్ సంబంధించిన పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా 9 10 తరగతితో పాటు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం సంబంధించిన ఫిజిక్స్ ఎకనామిక్స్ సబ్జెక్టు సంబంధించిన పోస్టులకు కూడా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారులు బీఈడీ తోపాటు టెట్టు ఉత్తీర్ణులై ఉండాలని, ఈ నెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వారి నెలసరి జీతం రూ.18200 ఉంటుందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించిన ఫారాలు ఆదర్శ పాఠశాలను సంప్రదించాలని కోరారు.

గోదాం నిర్మాణానికి భూమిపూజ



ఆత్మకూరు : అమరచింత మండలంలోని ధర్మాపురం గేటు వద్ద నూతనంగా నిర్మించనున్న10,000 (పదివేల మెట్రిక్) టన్నుల సామర్థ్యం గల గోదాంకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య, నరేష్ రెడ్డి, ఎస్ఏ. రాజు, కోఆప్షన్ సభ్యులు రఫీ, సింగంపేట సర్పంచ్ విజయ లక్ష్మి, అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ, నాగభూషణం గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరెకటికలకు లక్ష ప్రకటించాలని వినతి



వీపనగండ్ల : రాష్ట్రంలోని ఆరెకటిక కులస్తులకు లక్ష రూపాయల ఆర్థిక ఆర్థికసాయం ప్రకటించాలని కోరుతూ.. ఎంపీడీవో కథలప్పకు ఆరెకటిక కులస్తులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు హెచ్. శివాజీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని కుల వృత్తులకు కాపాడేందుకు ఆర్థిక సాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అదేవిధంగా ఆరె కటిక కులస్తులకు కూడా ఆర్థిక సాయం ప్రకటించకపోవడం దారుణమన్నారు. మాంసం వృత్తిని నిర్వహించే ఆరే కటికలకు ఎలాంటి సబ్సిడీ రుణాలు నోచుకోక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఆరెకటికలు బ్యాం కుల ద్వారా రుణాలు ఇవ్వాలని, రూ. 500 కోట్లతో ఆరెకటికలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు , నాయకులు శంకర్ , జీ. శేఖర్ లక్ష్మోజి , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల చేరిక



ఊట్కూర్ : జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక అంగన్వాడీ కేంద్రం నుంచి 14మంది విద్యార్థులను అంగన్వాడీ టీచర్ ఇందిరా బడిలో చేర్పించారు. విద్యార్థులకు సంబంధించిన ప్రవేశ ధ్రువపత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా

వనపర్తిరూరల్ : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ ఒకటి గాంధీనగర్, అర్బన్ హెల్త్ సెంటర్ రెండు పీర్లగుట్ట , పీపీ యూనిట్ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే .సునీత ,సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు 2006లో ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు ఎలాంటి పరీక్ష లేకుండానే తీసుకున్నారని, 18 ఏళ్లు గడిచిన తర్వాత ఇప్పుడు పరీక్ష పెట్టి ఆ ఎగ్జామ్ లో పాస్ అయిన వారిని మాత్రమే ఆశా వర్కర్లుగా కొనసాగించాలని ఒక దుర్మార్గమైన ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేసిందని



వనపర్తిరూరల్‌లో..

అన్నారు. దీన్ని అధికారులు కూడా ధ్రువీకరిస్తున్నారని ట్రైనింగ్లు పెట్టి పరీక్ష రాయించాలని ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైనది కాదని విమర్శించారు. ప్రభుత్వం ఆశా వర్కర్లను పొమ్మనలేక పొగబెట్టినట్లు ఉందని.. ఉద్యోగం తొలగించడానికి చేసిన కుట్ర తప్ప ఇంకోటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకుంటున్నా పరీక్షలను రద్దు చేయాలని వారికి కనీస వేతనం రూ. 18000 చెల్లించాలని, ఆశా వర్కర్లకు జిల్లా కాన్పుల వార్డులో రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే ప్రభుత్వం పరీక్షలు రద్దు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకి ష్ణమ్మ ,పార్వతమ్మ ,భాగ్యమ్మ, నారాయణమ్మ, చిట్టెమ్మ ,శ్యామల, వినీల, జయమ్మ ,కవిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆశా కార్యకర్తలకు పరీక్షలు రద్దు చేయాలని కోరుతూ.. సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి శ్రీహరి ఆధ్వర్యంలోమండలంలోని తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఎగ్జామ్ నిర్వహించాలనే ప్రతి



ఆత్మకూరులో..

పాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాన్ని రూ.18 వేలకు పెంచాలన్నారు. ఆశా కార్యకర్తలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు టీ. సత్యమ్మ , నవనీత ,పుష్పలత, పుష్పావతి, ఆకాంక్ష ,పుష్ప భాయ్ , భారతీయుడులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఎగ్జామ్స్ ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి డాక్టర్ భవానీరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఎగ్జామ్స్ నిర్వహించి ఫెయిల్ అయిన వారినీ ఉద్యోగం నుంచి తొలగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఇస్తున్న పారితోషకాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. పనివారం తగ్గిం చి జాబ్ చాట్ విడుదల చేయాలని, క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ అందించాలని డిమాండ్ చేశారు. పారితోషకం లేని అదనపు పనులను ఆశా కార్యకర్తలతో చేయించ కూడదని , పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూని యన్ అధ్యక్షురాలు అనసూయ, ప్రధాన కార్యదర్శి నీలమ్మ గంగా, భాగ్య, లక్ష్మి, రేష్మ, మౌలాన్, జ్యోతి, బుచ్చమ్మ భాగ్యరాణి, సలీమా, శైలజ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో...

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వీపనగండ్ల : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంల అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాలలో అందుబాటు లో ఉండి వైద్య సేవలందించాలన్నారు కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న చెరువు పండుగను జయప్రదం చేయాలి



వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 8న నిర్వహించే ఊరూర చెరువు పండుగను జయప్రదం చేయాలని మండల స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కల్వరాల్ల, వీపనగండ్ల గ్రామాలలో ఊర చెరువులలో నిర్వహించే చెరువు పండుగకు సంబంధించిన సన్నాహా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్టమీద కంపచెట్ల తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. చెరువు పండుగలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో తాహసీల్దార్ పందు నాయక్, ఎంపీడీవో కథలప్ప, ఆర్ ఐ, కురుమూర్తి , సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కురుమన్న , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని వినతి



ఆత్మకూరు : ఆత్మకూరు, అమర చింత మునిసిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, సిబ్బంది కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్ మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి వేత నాలు చెల్లించడం లేదని, 9 నెలల ఏరియల్ పెండింగ్లో ఉన్నాయని , 17 మంది కార్మికులకు పీఎఫ్ డబ్బులు కార్మికుల అకౌంట్లో జమ చేయ కుండా మున్సిపల్ అకౌంట్ లోనే ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని నెలల నుంచి కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఒకవేళ పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా కార్మికుల పట్ల ప్రదర్శిస్తున్న తీరు మారకపోతే ఎలాంటి ఆరోపణలు లేకుండా అకారణంగా కార్మికులను విధులకు రావొద్దని బలవంతంగా చెప్పిన తీరును ఖండి ంచారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే మున్సిపల్ కార్యాలయ ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా బీడీ సం ఘం అధ్యక్షులు ఏ బుచ్చన్న,యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ,కార్యదర్శి ఎం ప్రభాకర్, నాయకులు కాకి శ్రీను, నాగరాజు, సునీల్, శ్రీను, రాజశేఖర్, తిప్పన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగపురం సర్పంచ్‌కు ఘన నివాళి



కొత్తకోట : మదనాపురం మండలం నర్సింగాపురం సర్పంచ్ భాగ్య లక్ష్మమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్, వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి లు గ్రామానికి చేరుకొని ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్, కల్వకుర్తి | నాగర్‌కర్నూల్, జిల్లా | మంగళవారం 06 జూన్ 2023

మొక్కల పెంపకం ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుంది
- సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి

నవతెలంగాణ- కల్వకుర్తి

మొక్కల పెంపకం ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని కల్వకుర్తి సీనియర్ కోర్టు సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరు మొక్కల పెంపకం పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు సివిల్ జడ్జి నవ్య, మున్సిపల్ చైర్మన్ సత్యం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, శ్రీ కృష్ణయ్య, మల్లెపల్లి జగన్, వెంకటేష్, లక్ష్మణ్ రాజు, జయంత్, తదితరులు పాల్గొన్నారు.



బడీడు పిల్లలను బడులకు పంపాలి



నవతెలంగాణ -కొల్లాపూర్

విద్యార్థులతో పని వద్దు చదువు చెప్పించేందుకు బడులకు పంపాలని సిఏసిఎల్ జిల్లా కన్వీనర్ పి చిన్నస్వామి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం క్యాంపియన్ ఎగనేస్ట్ చైల్డ్ లేబర్ నెట్వర్క్ శ్రామిక చైతన్య కేంద్రం ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతల పల్లి గ్రామంలో విద్యార్థులతో గ్రామస్తులతో కలిసి ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్ నెట్వర్క్ పోస్టర్లను విడుదల చేశారు. గోడ పోస్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే ఏజ్ లో పనులకు పంపకుండా వారి చదువుకు తల్లిదండ్రులు గ్రామస్తులు తోడ్పాటు అందివ్వాలన్నారు.విద్యార్థుల చదువును అడ్డగిస్తే అంధకారంలో ఉండి పోతారని విద్యతోనే జీవితంలో వెలుగులు వెదజల్లుతాయన్నారు. విద్యార్థులను బడులకు పంపి వారు బంగారు భవిష్యత్తుకు బాటలు చూపాలని వారు కోరారు.కార్యక్రమాన్ని నిరంతరం 44 రోజులు కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ రవీందర్, శివశంకర్, నరేష్, తేజ, పి నరసింహ, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటయ్యకు ఘన సన్మానం..



నవ తెలంగాణ-వెల్దండ

నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యకార సంఘం డైరెక్టర్ గా వెల్దండ మండల కేంద్రానికి చెందిన క్యాసరకు వెంకటయ్య ఎన్నికైన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్, మండల బారాస పార్టీ అధ్యక్షులు భూపతి రెడ్డి , మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ప్రధానంగా మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో క్యా సరపు వెంకటయ్యకు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, మల్లేష్, మండల సంఘం అధ్యక్షులు మల్లేష్, చెరుకూరు ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, బాలరాజ్, దేవేందర్, బాలకృష్ణ, శ్రీశైలం, డీలర్ జంగయ్య, శేఖర్, పలువురు నాయకులు ఉన్నారు.

కేసీఆర్ జిల్లాకు ఏముఖం పెట్టుకొని వస్తున్నారు
- బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సీఎం కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని నాగర్కర్నూల్ జిల్లాకు వస్తున్నారని బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి, జిల్లా ప్రాజెక్టుల విషయంపై సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. సీఎం కేసీఆర్ పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో స్థానిక బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామానికి చెందిన బోడ నారాయణ ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి1లక్ష50 వేల రూపాయలు మంజూరు చేయించి అందుకు సంబంధించిన ఎల్వోసీ లెటర్ ను సోమవారం సాయంత్రం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయనిర్మల తిరుమల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీను మాజీ సర్పంచ్ ఖాసీం ఎం జె ఆర్ సోషల్ మీడియా నాయకులు మహేష్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపు పరికరం ...



నవ తెలంగాణ- కందనూలు

నిత్యజీవితంలో విచ్చలవిడిగా వినియోగించే ప్లాస్టిక్ పాల ప్యాకెట్స్ ,నీళ్ల ప్యాకెట్స్ ,వాటర్ బాటిల్స్ ,ప్లాస్టిక్ కవర్స్ ,మొదలగు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, వర్షాల వల్ల కాలువల ద్వారా నదులలోకి చేరి నీటి కాలుష్యానికి కారణమై అనేక జలచరాలకు ప్రాణహాని కలుగుతున్నాయి. దీనిని నివారించుటకు నదులలో నీటి ప్రవాహం పై తేలియాడు ప్లాస్టిక్ వ్యర్థాలను, అనుకూలమైన ప్రదేశంలో లేదా ప్రాజెక్టు ముందు ప్రాంతంలో తెరలను, ఉంచి మోటార్ సహాయంతో కన్వేయర్ బెల్ట్ ను ఉపయోగించి ప్లాస్టిక్ వ్యర్థాలను నీటి ప్రవాహం నుండి వెలికి తీసి రీసైక్లింగ్ కు పంపించడం. ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులు హర్షవర్ధన్, అరవింద్, మహేష్, సిద్దు, జెడ్ పి హెచ్ ఎస్ మాదారం హై స్కూల్. తదితరులు ఉన్నారు.

సామాజిక అసమానతలు పెంచుతున్న పాలకులు

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ
- కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర సామాజిక శిక్షణ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ- కల్వకుర్తి

రాష్ట్రంలో సామాజిక అసమానతలు పెంచేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ వద్ద కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర సామాజిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏండ్ల క్రితం అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా సామాజిక అసమానతలు పెంచుతూ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యవాదులు విశాల ఉద్యమాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ పాలన వైఫల్యం వల్ల రైల్వే ప్రమాదాలు జరిగి దాదాపు 300 మంది చనిపోయారన్నారు. నరేంద్ర మోడీ





ప్రభుత్వం రాజకీయాలపై దృష్టి పెట్టింది తప్ప ప్రజల రక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. రైల్వే ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య, రాధాకష్ణ, గోపి, మంద సంపత్, పరుశరాములు, రామ్మూర్తి, రాధిక, ప్రకాష్, దేవేందర్, ముంతటికాశన్న, బాలపీరు, గంగాధర్, మోహన్, నవీన్, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి



నవతెలంగాణ- కందనూలు

ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు చింత ఆంజనేయులు, పి నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్డిఓ పీడీ నర్సింగరావుకు సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు చింత ఆంజనేయులు, పి నరసింహ మాట్లాడుతూ దేశంలో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కోసం ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. చట్టంలో నిర్దేశించినట్లుగా కూలీలకు పనిముట్లైన గడపలు పారలు తట్టలు ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో ఉపాధి హామీ పథకం కోసం కేటాయించిన నిధుల్లో 30 వేల కోట్లు తగ్గించడం ఉపాధి హామీ పథకం కూలీల హక్కులను కాల రాయడంలో భాగమేనన్నారు. గతంలో వేసవి కాలంలో ఇస్తున్న అలయన్సను కూడా రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం కూలీల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. బడ్జెట్లో కోత విధించిన డబ్బులను యధావిధిగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింత ఆంజనేయులు, పి నరసింహ, జిల్లా నాయకులు బాలస్వామి కోనాపూర్ వెంకటయ్య, కోడేరు నల్లవెల్లి వెంకటేష్ సొప్పరి కృష్ణ, దేగ శివుడు కాకం వెంకటయ్య పిల్లి వెంకటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం సూర్య తండా గ్రామ పంచాయతిలో ఎస్‌డీఎఫ్ ఎమ్మెల్యే ఫండ్ 20 లక్షలు సీసీ రోడ్డు పనులు సోమవారం గ్రామ సర్పంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడవత్ బాలు నాయక్ , పార్టీ నాయకుడు మూడవత్ రెడ్య నాయక్, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ : ఎమ్మెల్యే

నవతెలంగాణ -కందనూలు

మండు వేసవిలో కూడా అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక సాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో విద్యుత్ శాఖ ప్రగతిపై ఉత్సవాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ శాంత కుమారి లుతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో విద్యుత్ ఉత్సవాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ సాధించిన ప్రగతిపై 21 రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తున్నదని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో రైతులకు ప్రజలకు నిరంతర విద్యుత్ అందుతుందని తెలిపారు



రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ కుల వృత్తుల వారికి విద్యుత్ అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సరఫరా లో ముందున్నదని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు రెండింతలు పెరిగాయి దీంతో విద్యుత్ డిమాండ్లు పెరిగిందన్నారు.తెలంగాణ విద్యుత్ ప్రగతి నిత్య కోతల నుంచి నిరంతర వెలుగుల ప్రస్థానానికి చేరుకుంది. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సరఫరాలో ముందున్నదని తెలిపారు. తెలంగాణ రాకముందు కరెంటు కష్టాలు ఉండేవని ప్రస్తుతం నిరంతర విద్యుత్ సరఫరా అవుతున్నదని కలెక్టర్ తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్లకు పరిశ్రమలకు వ్యవసా యానికి విద్యుత్ సరఫరా కొనసాగుతున్నదని కలెక్టర్ తెలిపారు. దేశంలోనే విద్యుత్ సరఫరా లో ఉచిత విద్యుత్ అందజేయడంతో మొదటి స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ శాంత కుమారి మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన విద్యుత్తును నిరంతరం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ విద్యుత్ ఎస్ ఈ నీలావతి, విద్యుత్ శాఖ ఈఈలు డీఈలు, ఏఈలు, ప్రజాప్రతినిధులు ప్రజలు పారిశ్రామిక వాదులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు రాముడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటస్వామి మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి ఎర్రయ్య 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా రాంబాబు ఎన్నిక

నవతెలంగాణ- కోడేరు



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న రాంబాబు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. సోమవారం తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ఆపరేటర్స్ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా రాంబాబును ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించి ప్రతినెల వేతనాలు చెల్లించాలని తెలంగాణ భవన్లో చర్చించినట్లు ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న కంప్యూటర్ ఆపరేటర్స్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ఒక ప్రాజెక్ట్ ఎంపిక

కందనూలు : 2022-23 విద్యా సంవత్సరమునకు స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ రాష్ట్రస్థాయి పోటీలకు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఒక ప్రాజెక్ట్ ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు .గత విద్యా సంవత్సరం జనవరి వరకు ఆన్లైన్లో నమోదు చేసిన 13000 ప్రాజెక్టుల నుండి 70 ప్రాజెక్టను ఫైనల్స్ కి ఎంపిక చేయడం జరిగిందని డిఇఓ అన్నారు. జిల్లా నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదారం విద్యార్థులు హర్షవర్ధన్, అరవింద్, మహేష్, సిద్దు రూపొందించిన నీటి ప్రవాహంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం అనే ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు విద్యార్థులను మరియు గైడ్ టీచర్ శివకుమార్ డి ఈ ఓ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 21, 22, మరియు 23వ తేదీలలో హైదరాబాదులో ఉంటాయని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు.

పాములు బాబోయ్ పాములు......
- రాజీవ్ నగర్ కాలనీలో పాములతో భయం
- ముళ్ళకంపలను, చెట్లపొదలను తొలగించాలి

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో మూడవ వార్డులో భాగమైన రాజీవ్ నగర్ కాలనీలో పాముల బెడదతో కాలనీవాసులు బెంబేలెత్తిపోతున్నారు. చిన్న పిల్లలు మహిళలు బయట తిరగాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. కాలనీలో ముల్లకంపలు, చెట్ల పొదలు విరివిగా పెరగడంతో పాములు యదేచ్చగా తిరుగుతున్నాయి. పాములు విచ్చలవిడిగా తిరగడంతో వాటిని చంపడానికి వీలు లేకుండా ఉండడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతూ, ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. రానున్నది వర్షాకాలం కాబట్టి చెట్ల పొదలు ఇంకా ఎక్కువగా పెరిగే ప్రమాదం ఉంది. కావున సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ముళ్ళకంపలను, చెట్ల పొదలను తొలగించి పాముల బెడద నుంచి కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు.



‘ఆశా వర్కర్లకు పరీక్షను రద్దు చేయాలి ’



వంగూరులో..

వంగూరు : 18 సంవత్సరాలుగా ఆశా వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న మరల రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను పెట్టే విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు డిమాండ్ చేశారు.ఆయన సోమవారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు జరిగిన ధర్నా కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లపై నిరంకుశ ధరణి అవలంబిస్తుందని విమర్శించారు.ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వం ఇస్తున్న శిక్షణను పొంది విధులు నిర్వహిస్తూ సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు మరల పరీక్ష పెట్టి విధుల్లోకి తీసుకోవాలన్న దూరాలోచనను విరమించుకోవాలన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వకుండా ప్రభుత్వం పెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మానసికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రకళ ఉమాదేవి సూర్యకళ సుమతమ్మ నిర్మల అలివేలు సూర్యకల వెంకటమ్మ మాధవి పద్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

తాడూర్ : ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దుచేసి వేతనం 18000 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ అన్నారు. సోమవారం తాడూ రు మండల కేంద్రంలోని పీహెచ్ ఆస్పత్రి ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం సూపర్ వైజర్ వినతి పత్రం ఇచ్చారు. ఆ సందర్భం గా అశోక్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి సేవ చేస్తున్న ప్రభుత్వం వారికి పరీక్షలు పెడతామని చెప్పడం దుర్మార్గమన్నారు. పరీక్ష విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను కింది స్థాయిలో ప్రజలకు చేర వేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. కరోనా టైంలో ప్రజలకు సేవలు అందించడంలో డబ్ల్యూ





తాడూర్‌లో..

హెచ్ఓ గుర్తించి అవార్డు కూడా ప్రకటించారన్నారు. డబ్ల్యూటీవో గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించక పోవడం దుర్మార్గమైన చర్యా అని అన్నారు.ప్రస్తుతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకులు నాగమణి, ఇందిరా, యాదమ్మ పద్మజ, వెంకటేశ్వరమ్మ, రాఘవేని, హేమలత ఊర్మిళ, అరుణ, జంగమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ఆశా వర్కర్ల పని చేస్తున్న ఆశా వర్కర్లకు రాత పరీక్షను రద్దు చేయాలని దేవరకల్లా జిల్లా అధ్యక్షురాలు కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు కలసి ధర్నా చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనస్విత కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కళావతీ , పిహెచ్సి అధ్యక్షురాలు రాణి, పి ఎస్ సి కార్యదర్శి భాగ్య, రేవతి, జ్యోతి, మాధవి, కర్ణ, సుకన్య తదితరులు పాల్గొన్నారు. .

జర్నలిస్టుల కృషిని మరిచిన తెలంగాణ ప్రభుత్వం
- సీనియర్ జర్నలిస్ట్ కాలురీ శ్రీను

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అహర్నిశలు సాహసోపేతంగా ఉద్యమంలో పాలుపంచుకొని తెలంగాణ ఆశయ సాధనకై వారధిగా పనిచేసిన జర్నలిస్టులను నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం చాలా బాధాకరమని సీనియర్ జర్నలిస్ట్ కాలూరి శ్రీను సోమవారం నాడు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుంచి ఈనెల 22 వరకు ఘనంగా నిర్వహిస్తూ అన్ని వర్గాలకు, శాఖల అధికారులకు దశాబ్ది సత్కారాలు.. చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న అధికారులు, ఉద్యోగులు, రైతులు, పోలీసులు, మహిళలు, కార్మికులు.. ఇలా అన్ని వర్గాలను, అన్ని శాఖల అధికారు లను సత్కరిం చాలని నిర్ణయించిందనీ అన్నారు. కానీ పత్రికల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని వెలుగులోకి తెచ్చి, ప్రత్యక్షంగా కూడా ఉద్యమంలో పాలుపంచుకున్న జర్నలిస్టులను ప్రభుత్వం సత్కారాలకు, సన్మానాలకు దూరంగా పెట్టారనీ, కనీసం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అధికారులు జర్నలిస్టులకు సమాచార ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడం చాలా దారుణమని అన్నారు. రాజ్యాంగంలో నాలుగవ స్తంభంగా నిలిచిన మీడియాను.. ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తుందనీ , దశాబ్ది ఉత్సవాలలో జర్నలిస్టులను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తే.. అధికారులు చచ్చినట్టుగా సమాచారం ఇస్తారు, కానీ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయడం లేదనీ , ఆహ్వానాలు పంపకుండా అవమానాల పాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో మీడియా పోషించిన ద్విపాత్రాభినయాన్ని ఎవరు మర్చిపోరనీ, రాజకీయ నాయకులైన, ఉద్యోగులైన, కుల సంఘాలైన ఉద్యమం చేసినప్పుడు దానిని వెలుగులోకి తెచ్చింది పత్రికలేనని మరోవైపు జర్నలిస్టులు కూడా ఓ సంఘంగా ఏర్పడి తెలంగాణ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారనీ గుర్తు చేశారు. దీనికి ప్రతిఫలంగా ఇప్పటిదాకా జర్నలిస్టులకు ఏ హక్కులు దక్కలేదు అని అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులను గుర్తించి సత్కారం సన్మానాలు చేయవలసిన కనీస పరిజ్ఞానం ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు.

మొక్కలను సంరక్షించాలి



- జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత

అలంపూర్ : ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత పిలుపునిచ్చారు. సోమవారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు నందు పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి కమలాపురం కవిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణాన్ని సంరక్షించడం సాధ్యమవుతుందని సూచించారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది కోర్టు ఆవరణలో మొక్కలు నాటు వేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ కార్తీక్, ఏజీపీ నరసింహులు, సూపరిండెంట్ వసంత్, న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, ఈదుర్షాబ్, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, రాజేశ్వరి, ఆంజనేయులు, అడ్డాకుల మధు, కిషన్ రావు, వెంకటేష్, జి.మధుసూదన్, కోర్టు సిబ్బంది చిన్న రాజు, సురేష్, శర్మ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లాలో గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 11న ఆదివారం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్ వన్ పరీక్షలు జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2132 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాల్లో పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించడం జరిగిందని అందులో సెంటర్ల వారిగా రూట్ ఆఫీసర్స్, పరీక్షల సంబంధిత సిబ్బంది, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల ఆధార్ చెక్ చేయడం సెంటర్లలో కావలసిన మౌలిక సదుపాయాల కల్పన చూసుకుంటారని తెలిపారు.పరీక్షల నిర్వహణకు రెండు రోజుల ముందు పరీక్ష కేంద్రాలలో తనిఖీ చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎవరిని అనుమతించొద్దని,సిబ్బంది సైతం నిబంధనల మేరకు వారి వద్ద ఉన్న వస్తువులను ప్రత్యేక గదిలో ఉంచాలని సూచించారు. ప్రత్యేక కేంద్రాలలో తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల విషయ సూచిక ఫ్లెక్సీలు, పట్టణంలో కళాశాలల వివరాల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామని తెలిపారు. ఈ సమావేశానికి హాజరుకానీ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ, చీఫ్ సూపరింటెండెంట్ జగదీష్, డీటీఓ యాద్గిరి, ఆర్టీఓ వీరస్వామి, ఆయా కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పెండింగ్లో ఉంచొద్దు : డీఎస్పీ



నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు .. సోమవారం ప్రజావాణి కార్యక్రమం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కే. సత్యనారాయణ నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకొని వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన గల కారణాలను ఫిర్యాదుదారులకు ఫోన్‌చేసి తెలుపాలన్నారు.భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని పిటీషనర్లకు చెప్పారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



ధరూర్ : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యూటీఎఫ్ గద్వాల జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్య క్షుడు తిప్పన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హా జరైన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఇటీ వల టీచర్లకు బదిలీలు, పదోన్నతులు చేపడతామని ప్రక్రియను ప్రారం భించిన ప్రభుత్వం వివిధ కారణాలవల్ల మధ్యలోనే నిలిపివేసిందన్నారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని డిమా ండ్ చేశారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ,ఉపా ధ్యాయులకు కనీస మౌలిక వసతుల కొరత లేకుండా నాణ్యమైన విద్య ప్రతి పాఠశాలలో ఉండాలంటే ప్రభుత్వం ముందు చూపుతో మరింత చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇటీవల కాలంలో ఉపాధ్యాయులకు రావలసిన అనేకరకాల జీపీఎఫ్ ,మెడికల్ రీయింబ ర్స్‌మెంట్ , టీ .ఎస్. జీఎల్ఐ తదితర బకాయిలను విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు గొడ్డలి పెట్టుగా ఉన్న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు కనీస మౌలిక సౌకర్యాలను కల్పించి ప్రతిపాఠశాలకు స్కావెంజర్లను నియమించాలన్నారు. పాఠశాలలకు కాంటినెన్సీ నిధులను ప్రారంభానికి ముందే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షుడు రమేష్, కోశాధికారి చక్రధర్, కార్యదర్శులు రమణ ,బీసన్న, కుమార్ నాయుడు, రాజశేఖర్, తిలక్, హనుమంత్ రెడ్డి, హుస్సేన్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి : సీడీపీఓ



అలంపూర్ : గర్భిణుల పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ సుజాత సూచించారు. సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని ఎనిమిదవ అంగన్వాడీ సెంటర్‌లో సామూహిక సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భి ణులు నిత్యం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, చిరుధాన్యాలు ఉండే విధంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఏమేలమ్మ, శాంతమ్మ, నర్మదా, మాధవి, భారతి, లక్ష్మీ దేవమ్మ, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఆశీర్వదించండి

- 12న గద్వాల్ కి సీఎం రాక
- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి

ఉండవల్లి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఆశీర్వదించాలని దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యుత్ ప్రగతిలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం అల్లంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో దశాబ్ది ఉత్సవాల్లో విద్యుత్ ప్రగతిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీతో పాటు స్థానిక ఎమ్మెల్యే అబ్రహం , అధికార ప్రతినిధి మంద జగన్నాథంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం లేదని అన్నారు. ఆ ఘనత ప్రత్యేక రాష్ట్రంతోనే సాధ్యమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. సంక్షేమ పథకాల్లో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు సమస్యలతో ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం కేసీఆర్ నాయకత్వంలో 24 గంటల కరెంటు కొనసాగుతుందని అన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకపోవడంతో తాగు, సాగునీటి ప్రాజెక్టులు తదితర పథకాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గద్వాలకు కలెక్టర్ భవన ప్రారంభోత్సవానికి, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు కోసం వస్తున్నట్లు తెలిపారు. సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అధికార ప్రతినిధి మంద జగన్నాథం మాట్లాడుతూ. నేడు





తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు నడుస్తుందని అన్నారు. నేడు విద్యుత్ రంగంలో ప్రగతిని సాధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు , ఆయ మండలాల్లోని ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధ్యక్షులు , కార్యకర్తలు , అభిమానులు విద్యుత్ శాఖ డీ ఈ లక్ష్మణ్, ఏడీ మక్బుల్ భాష , ఆయా మండ లాల్లోని విద్యుత్ శాఖ ఏఈలు , విద్యుత్ సిబ్బంది, అలంపూర్ నియోజక వర్గంలోని రైతులు, నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

అల్లంపూర్ నియోజవర్గంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. సోమవారం మానవపాడు మండలంలోని ఏ పూర్తిపాడు గ్రామంలో బ్రిడ్జీ నిర్మాణం కోసం రూ.40 లక్షల నిధులు మంజూరు చేయించి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామప్రజల సమస్య మేరకు బ్రిడ్జీ నిర్మాణంకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరవును సంప్రదించి మూడు నెలల తిరుగకముందే నిధులు మం జూరు చేయించినట్లు పేర్కొన్నారు. పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు సౌకర్యంగా ఉండేటట్లు చూడాలని అధికా రులను ఆదేశించారు. గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ , ప్రహరీ నిర్మాణం కోసం ఆరు లక్షలు , చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణం, ప్రహరీకి ఏడు లక్షలు నిధులు మంజూ రు చేసి పనులు ప్రారంభించాలన్నారు.అలంపూర్ నియో జకవర్గం లోనూ ప్రత్యేక రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చెంది ందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరు పాక్షి రెడ్డి , ఎంపీటీసీ బాబు రెడ్డి , రైతు సంఘం నాయకులు రైతులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

ధరూర్ : రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చే రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో విద్యుత్ శాఖ రైతులకు ప్రజలకు మరింత చేరువైందన్నారు. నిరంతర విద్యుత్ సర ఫరా చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది చేస్తున్న కృషికి ప్రశంసించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ శాఖ పనితీరు మెరుగుపడిందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రూ. 493 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ ,పోల్స్, లైన్ ఏర్పాటు చేసినట్లు తెలి పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సర ఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా విద్యుత్ సరఫరాలో చర్యలు తీసుకున్నట్లు వివరించారు. పాత పోల్స్ తొలగించడం, విద్యుత్ లైన్లు, స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఐదు లక్షల ఎకరాల వరకు సాగునీటి వినియోగానికి విద్యుత్ వినియోగిస్తున్నట్లు తెలి పారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లా డుతూ అప్పట్లో 33 /11 కెవి సబ్ స్టేషన్లు 18 ఉండేవని ప్రస్తుతం 32కు పెరిగాయన్నారు. గతంలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 30 ఉండగా ప్రస్తుతం 57కు పెరిగాయన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు 2826 ఉండగా తెలంగాణ వచ్చాక 6,971 మంజూరు చేశామని తెలిపారు. 38వేల గృహ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం 70000 గృహ కనెక్షన్లు ఉన్నాయన్నారు. విద్యుత్ లైన్లు, స్తంభాలు భారీగా పెరిగాయని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వ ర్యంలో వ్యవసాయానికి, పరిశ్రమలకు లిఫ్ట్ ఇరిగేషన్లకు విద్యుత్ సరఫరా నిరంతరంగా జరుగుతున్నదన్నారు. గద్వాల నియో జకవర్గ అభివృద్ధి విద్యుత్ శాఖ అధికారులపైనే ఉన్న దని నిరంతర విద్యుత్ కొరకు పాటుపడుతున్న సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఈ భా స్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశే ఖర్‌రావు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అభివృద్ధి సాధించి ందన్నారు. రాష్ట్రంలో సోలార్ జల ఇంధన ప్రాజెక్టుల ద్వారా గతంలో 7778 మెగా వాట్లు విద్యుత్ ఉత్పత్తి కాగా ప్రస్తుతం 18567 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో 27 లక్షల మంది రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.



దరూర్‌లో..

ఈ సందర్భంగా గత తొమ్మిదేళ్ల విద్యుత్ రంగం సాధించిన అభివృద్ధి కార్యక్రమాలపై డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు , విద్యుత్ ఏ ఈలు, సిబ్బంది తతిదరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్‌లో సోమవారం తెలంగాణ దశాబ్ది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్, స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ శాఖకు మహర్దశ వచ్చిందని అన్నారు. నియోజకవర్గంలో తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ శాఖ పరిధిలో జరిగిన అభివృద్ధిని వివరించారు. నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ నుంచి ఎంఎల్ఏగా ఎన్నికైనప్పుడు విద్యుత్ కోసం ఎన్నోసార్లు ధర్నాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక విద్యుత్ కష్టాలు రాలేదని, ప్రజలు విద్యుత్ శాఖకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో విద్యుత్ కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారన్నారు. సరిపడ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారని, ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అంతకుముందు జెడ్పీ చైర్ పర్సన్, మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ ఎం.జ్యోతి రాజు, ఎంపీపీలు, విద్యుత్ శాఖ అధికారులు, పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కన్నా జగదీష్, మండల అధ్యక్షులు వేపూరి రాములు, బీఆర్ఎస్ పట్టణ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..

కొనసాగుతున్న 'కంటివెలుగు'

గట్టు : మండలంలో కంటివెలుగు కొనసాగుతోంది. సోమవారం అలూర్, మాచర్ల , ముచొనిపల్లి గ్రామాల్లో 392 మందికి వైద్యులు కంటి పరిక్షలు నిర్వహించారు. 25 మందికి రీడింగ్ అద్దాలు అందజేశారు. 33 మందికి ఆర్డర్ గ్లాసులు పంపారు. ఈ కార్యక్రమం అలూరులో డాక్టర్ తిమ్మప్ప, ఏఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. మాచర్లలో సాయి కిరణ్, స్వర్ణలత, సూపర్ వైజర్, ఆశా కార్యకర్తలు, ముచోనీపల్లిలో డాక్టర్ సమీరా, కౌసర్, బాలమ్మ సూపర్ వైజర్ రేణుక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగర్‌దొడ్డిలో కంటివెలుగు ప్రారంభం

మల్దకల్ : మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసీ సరోజమ్మకు, కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ వైద్య సిబ్బంది ఎంపీటీసీ సభ్యులకు మార్కెట్ డైరెక్టర్ సవరన్నకు సమాచారం తెలుపకుండగా కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభి ంచడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు ఒకరోజు ముందుగానే సమాచారం అందించాల్సి ఉండగా అలా కాకుండా ఉదయం 9 గంటలకు ఫోన్ చేసి కంటివెలుగు ఉందని సమాచారం అందించడం సరైందికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రజలకు విలువ లేకుండా పోతుందని వాపోయారు. కేవలం సర్పంచ్ తోనే కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.



మల్దకల్‌లో..



గట్టులో..

కనీస వేతనం అమలు చేయాలి



అలంపూర్ : ఆశా వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం అలంపూర్ మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీలో ఆశా డే సందర్భంగా హెల్త్ ఆఫీసర్ ప్రసన్న కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పారితోషికాలు కాకుండా ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు బీ.పద్మ, ప్రమీల, నాగేశ్వరమ్మ, చిట్టెమ్మ, చంద్రకళ, జయమ్మ, కృష్ణవేణి, బీసమ్మ, మమత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపొర్లలో బడిబాట



ఊట్కూర్ : ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో బడిబాట నిర్వహించారు ఈ సందర్భంగా సీఆర్పీ రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యాయురాలు కవిత, పంచాయతీ సెక్రెటరీ సుజాత, వీఆర్ఏ తిరుపతి మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలపై వివరించారు అలాగే ఒకటో తరగతిలో ఏడు మంది పిల్లలకు పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం



ఊట్కూర్ : దశాబ్ది ఉత్సాహంలో భాగంగా మండలంలోని తిప్రాస్ పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో పర్యావరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇండ్ల ముందర మొక్కలు నాటారు కానీ వాటిని పూర్తిస్థాయిలో రక్షణ చేయడంలో విఫలమైన విషయాన్ని గుర్తించారు.అలాకాకుండా పర్యావరణంలో భాగంగా మొక్కలను రక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అభిజయ్‌రెడ్డి జన్మదినం

ధన్వాద : తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యువ నాయకులు చిట్టెం అభిజయ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా స్థానిక ఆలయంలో అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మెయిన్ రోడ్ వద్ద కేక్ కట్ చేసి చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ , రాములు , చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

